# నగరానికి ఫ్లెక్సీల కళ




బాలకృష్ణ అభిమాన సంఘాలు ముద్రించిన యువగర్జన పోస్టర్లు





తెదేపా కార్యాలయానికి వచ్చిన పోస్టర్లు

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో దగాపడిన ప్రజలు : యనమల

**విజయవాడ:** యువగర్జనతో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలపై శంఖారావం పూరిస్తామని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. యువగర్జన విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం నగరంలోని పాతబస్తీలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ యువగర్జనకు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. గర్జనకు తరలివచ్చేందుకు 1000 పైగా ఆర్టీసీ బస్సులు కావాలని కోరితే 250 మించి ఇవ్వలేమంటున్నారని విమర్శించారు.



ర్యాలీలో పాల్గొన్న నేతలు

గతంలో సోనియాగాంధీ సభలకు బస్సులు తరలించినట్లే తమకు కూడా ఇవ్వాలని కోరారు. తెలంగాణపై ప్రజారాజ్యంపార్టీ వ్యవస్థాపకులు చిరంజీవి ప్రకటనలో స్పష్టతలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే అన్న విషయం చిన్న పిల్లవాడిని అడిగినా చెబుతారని ఎద్దేవా చేశారు. తెలంగాణాపై తెదేపా స్పష్టమైన వైఖరి చెప్పిందని ఇప్పుడు చిరంజీవి ప్రకటన వింటే తమకంటే 100 అడుగులు వెనక్కి వెళ్లిందన్నారు.